RNI-TELTEL/2017/72695

27 జనవరి 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :1

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## రథసప్తమికి 80 ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఈ నెల 28న రథసప్తమి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలకు 80 ప్రత్యేక బస్సులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌తో సహా జిల్లా కేంద్రాల నుంచి ప్రముఖ ఆలయాలు వేములవాడ, ధర్మపురి, యాదగిరిగుట్ట, మన్నెంకొండ, గూడెంకు ఈ ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడపనుంది. కరీంనగర్ నుంచి వేములవాడకు 10, ధర్మపురికి 10, నల్లగొండ నుంచి యాదగిరిగుట్టకు 10, మహబుబ్‌నగర్ నుంచి మన్నెంకొండకు 10, ఆదిలాబాద్ నుంచి గూడెంకు 5, హైదరాబాద్ కేపీహెచ్‌బీ నుంచి అనంతగిరికి 5 ప్రత్యేక బస్సులను టీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసింది. దాంతో పాటు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి, చిలుకూరు బాలాజీ, సికింద్రాబాద్

వివరాలు 2లో..




## కర్తవ్య పథ్‌లో గణతంత్ర వేడుకలు

**ఢిల్లీ శుభ తెలంగాణ):** దేశ వ్యాప్తంగా 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. కర్తవ్య పథ్ వద్ద గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కర్తవ్య పథ్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం త్రివిధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ గీతం ఆలపించిన అనంతరం 21 గన్ సెల్యూట్ స్వీకరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతా హాజరయ్యారు. రిపబ్లిక్ డే వేడుకల్లో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్, ప్రధాని నరేంద్రమోడీ, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. రాజ్ పథ్ పేరును కర్తవ్య పథ్ గా మార్చిన అనంతరం తొలిసారి నిర్వహిస్తున్న గణతంత్ర వేడుకల్లో పరేడ్ ఆకట్టుకుంది. ఈసారి ఈజిప్ట్ కు చెందిన సైనిక దళాలు పరేడ్ లో పాల్గొన్నాయి. గణతంత్ర వేడుకల్లో ఈసారి సామాన్యులకు పెద్దపీట వేశారు. రిక్షాకార్మికులు, చిరువ్యాపారులకు పరేడ్ చూసేందుకు అవకాశం కల్పించారు. దేశప్రజలకు ప్రధాని నరేంద్రమోడీ 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు.

వివరాలు 2లో..



## ప్రగతిభవన్‌లో గణతంత్ర వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీఎం కేసీఆర్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురసరించుకొని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు గురువారం ప్రగతిభవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేదర్ చిత్రపటాలకు సీఎం కేసీఆర్ పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సిరికొండ మధుసూదనాచారి, నవీన్‌రావు, శంభీపూర్ రాజు, సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమా ర్, పజా ప్రతినిధులు, ముఖ్యమంత్రి కార్యాలయ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రగతిభవన్‌లో జాతీయ పతాకావిషరణ అనంతరం ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో అమర జవానుల స్మారక స్థూపం వద్దకు వెళ్లి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దేశం కోసం అమర జవానుల త్యాగాలను ముఖ్యమంత్రి కేసీఆర్ స్మరించుకున్నారు.

- మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళి
- పరేడ్ గ్రౌండ్ లో అమర జవానులకు నివాళి
- కార్యక్రమంలో పాల్గొన్న సీఎస్, డీజీపీ, పలువురు మంత్రులు



## గవర్నర్‌పై రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తాం




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రిపబ్లిక్ డే వేడుకల్లో గవర్నర్ తమిళిసై వ్యాఖ్యలపై మంత్రి తలసాని స్పందించారు. రాజ్యాంగ హోదాలో ఉండి రిపబ్లిక్ డే రోజు అలా మాట్లాడకూడటం సరికాదని అభిప్రాయపడ్డారు. గవర్నర్పై రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని మంత్రి తలసాని చెప్పారు. ఈ విషయంలో రాష్ట్రపతి జోక్యం చేసుకొని గవర్నర్ పై చర్యలు తీసుకోవాలని

వివరాలు 2లో..

## పార్టీ ఫిరాయించేటోళ్లను ఉరి తీయాలె



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** హత్యలు, లైంగిక దాడులకు అమలు చేసే కఠిన శిక్షలను పార్టీ ఫిరాయించిన వారికీ వర్తింపజేయాలని పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి అన్నారు.

వివరాలు 2లో..

## రాష్ట్రాన్ని ఏలని వాడు.. దేశాన్ని ఎలా ఉద్ధరిస్తాడు


**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సెప్టెంబర్ 17 ని అధికారికంగా నిర్వహించాలన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్. మంగళవారం భువనగిరిలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ మజ్లీస్ తో లోపాయకారి ఒప్పందంతో రాష్ట్రాన్ని దివాళా తీయించారన్నారు. రాష్ట్రాన్ని ఏలని వాడు.. దేశాన్ని ఎలా ఉద్ధరిస్తాడని.. దేశాన్ని కేసీఆర్ కు అప్పగిస్తే ఓ పాకిస్థాన్ కో, ఆఫ్ఘనిస్తాన్ కో అంటగడుతారన్నారు. ఎల్ ఆర్ ఎస్ పేరు తో హైదరాబాద్ లోని వారి అక్రమ ఆస్తులను క్రమబద్ధీకరణ చేసుకోవటానికేనని.. ఎల్ ఆర్ ఎస్ పేరుతో పేదల రక్తం తాగుతున్నారన్నారు. రెవెన్యూ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదలకు అన్యాయం చేస్తున్నారని..రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తుందని..ప్రజల దృష్టిని మరల్చడానికి కొన్ని పత్రికలలో అనుకూల వార్తలు రాయించుకుంటున్నారని తెలిపారు బండి సంజయ్. తెలంగాణ అమరవీరుల చరిత్రను ఈ తరానికి చాటి చెప్పేందుకు బీజేపీ




2 రోజుల యాత్ర కొనసాగుతోంది. ఈ యాత్రలో రజాకార్ల అరాచకాలు, అకృత్యాలకు గురైన స్థలాలను సందర్శిస్తున్నారు. ఉదయం భువనగిరి జిల్లా కొలనుపాక, రేణుకుంట, సిద్దిపేట జిల్లా భైరాన్ పల్లి, కూటిగల్లు, జనగామ జిల్లా తరిగొప్పులలో పర్యటించి తెలంగాణ అమర వీరులకు నివాళి అర్పించనున్నారు. మధ్యాహ్నం వరంగల్ అర్బన్, రూరల్ జిల్లా, పెద్దపల్లికి వెళ్తారు. రాత్రి గోదావరిఖని చేరుకొని అక్కడే బస చేస్తారు. ప్రస్తుతం యాదాద్రి జిల్లా భువనగిరిలో కొనసాగుతోంది.

## కేంద్రం ఆదేశాలను తెలంగాణ పట్టించుకోవట్లే

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ ప్రభుత్వంపై గవర్నర్ తమిళి సై కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో రాజ్యాంగాన్ని అగౌరవపరిచిన తీరు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ప్రభుత్వ వైఖరిపై కేంద్రానికి ఇవ్వాల్సిన రిపోర్టు ఇచ్చానని గవర్నర్ స్పష్టం చేశారు. రిపబ్లిక్ వేడుకలు జరపడం ఇష్టంలేని రాష్ట్ర సర్కారు వేడుకలు నిర్వహించకపోవడానికి చెప్పిన సాకు నవ్వు తెప్పించిందని అన్నారు. పుదుచ్చేరిలో మీడియాతో మాట్లాడిన తమిళి సై ' రిపబ్లిక్ వేడుకలు జరపాలని రెండు నెలల క్రితం తెలంగాణ ప్రభుత్వానికి లేఖ రాశా.. దాన్నిపక్కన పెట్టి రాజ్‌భవన్‌లో నిర్వహించాలని రెండు రోజుల క్రితమే లేఖ ఇచ్చారు. ఆ లేఖలో కూడా సీఎం హాజరవుతారని పేర్కొనలేదు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర



ఆదేశాలను పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంఘనలు, కేసీఆర్ ప్రభుత్వంపై కేంద్రానికి నివేదిక ఇచ్చా. 5 లక్షల మందితో ఖమ్మంలో సభ నిర్వహిస్తే గుర్తుకు రాని కరోనా నిబంధనలు.. రిపబ్లిక్ వేడుకలకు గుర్తుకు వచ్చాయా?. రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారు" అని ఆమె అన్నారు.

## ఫిబ్రవరి 5న మహారాష్ట్రలో బీఆర్ఎస్ సభ



- తెలంగాణ వెలుపల తొలి సభకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్
- మహారాష్ట్ర లోని నాందేడ్ లో భారీ సభ
- సభ ఏర్పాట్లను పరిశీలించిన బాల్క సుమన్, జీవన్ రెడ్డి, హన్మంత్ షిండ్టే

వివరాలు 2లో..

## సారీ.. రాలేకపోతున్నాం...

### కాంగ్రెస్ ఆహ్వానాన్ని తిరస్కరించిన జేడీయూ

- ఈ నెల 30న ముగియనున్న భారత్ జోడో యాత్ర
- ముగింపు సభకు 24 పార్టీలకు ఆహ్వానం
- ఇతర కార్యక్రమం వల్ల ముగింపు సభకు రాలేమన్న జేడీయూ



వివరాలు 2లో..

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శుక్రవారం | మేడ్చల్
27 జనవరి 2023
www.subhatelangana.in


## ఫిబ్రవరి 5న మహారాష్ట్రలో బీఆర్ఎస్ సభ

బీఆర్ఎస్ గా పేరు మార్చుకుని జాతీయ పార్టీగా అవతరించిన టీఆర్ఎస్ పార్టీ జోరు పెంచుతోంది. ఖమ్మంలో ఇటీవల తొలి ఆవిర్భావ సభను భారీగా నిర్వహించారు. ఇప్పుడు పొరుగు రాష్ట్రంలో సభ నిర్వహణకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 5న నాందేడ్ లో సభను నిర్వహించబోతోంది. ఈ సభకు మహారాష్ట్ర ప్రజలతో పాటు, రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న తెలంగాణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతారని బీఆర్ఎస్ నేతలు చెపుతున్నారు. మరోవైపు నాందేడ్ సభ ఆవిర్భావ ఏర్పాట్లను ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పరిశీలించారు. ఈ సందర్భంగా షిండే మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు మహారాష్ట్ర ప్రజలు ఆకర్షితులవుతున్నారని చెప్పారు. జాతీయ పార్టీగా ఎదిగిన బీఆర్ఎస్ కు ఇక్కడి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.

## గవర్నర్‌పై రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తాం

- మొదటి పేజి తరువాయి

డిమాండ్ చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు సీఎస్, డీజీపీని పక్కన పెట్టుకొని.. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడమేంటని ఏంటని ప్రశ్నించారు. అంతకు ముందు డెక్కన్ మాల్ బిల్డింగ్ ను మంత్రి తలసాని పరిశీలించారు. అగ్ని ప్రమాదంలో దెబ్బతిన్న భవనం కూల్చివేత పనులు సాయంత్రం నుంచి ప్రారంభమవుతాయని ప్రకటించారు. కూల్చివేత పనులు ఆలస్యమైనా సజావుగా జరిగాలేలా చూస్తామని చెప్పారు.

## పార్టీ ఫిరాయించేటోళ్లను ఉరి తీయాలె

- మొదటి పేజి తరువాయి


గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం రేవంత్? మాట్లాడారు. ఎమ్మెల్యే పార్టీ ఫిరాయిస్తే వారి సభ్యత్వం రద్దు చేయాలని చెప్పారు. అవసరమైతే ఉరి తీసే విధానాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పార్టీ ఫిరాయింపుల పట్ల కఠిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ అంశంపై రాజ్యాంగంలో సవరణ తీసుకు రావాల్సిన విషయాన్ని మేధావులు ఆలోచించాలని విన్నవించారు. ఇవాళ హాత్ సే హాత్ జోడో యాత్ర లాంఛనంగా ప్రారంభించినా ఫిబ్రవరి 6 నుంచి 60రోజులపాటు కొనసాగుతుందని చెప్పారు.

## క్రీడలతో ఐక్యత, స్నేహభావం - జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్



**కోదాడ, :** కోదాడ పట్టణంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలల సందర్భంగా న్యాయవాదులకు కోర్టు సిబ్బందికి, కోర్టు కానిస్టేబుళ్ల కు నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. క్రీడలు శారీరక మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు. 74 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున, ప్రధాన కార్యదర్శి సిలివేరు వెంకటేశ్వర్లు, కోశాధికారి పాష,ఉపాధ్యక్షులు షేక్ రహీమ్, క్రీడా కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారులకు ప్రశంస పత్రాలు



**కోదాడ, :** కోదాడ పట్టణ తహసిల్దార్ శ్రీనివాస్ శర్మ, పోలీస్ స్టేషన్ ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ మహానంద రెడ్డి ఉత్తమ సేవా పురస్కారాలకు ఎంపికయ్యారు. గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ లు తహసిల్దార్ శ్రీనివాస్ శర్మకు, మహానంద రెడ్డికి పురస్కారం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారిని రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు మిత్రులు, బంధువులు, పాత్రికేయులు అభినందించారు.

## రథసప్తమికి 80 ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

- మొదటి పేజి తరువాయి

మహంకాళి, హిమాయత్‌నగర్ బాలాజీ, తదితర ఆలయాలకు ప్రధాన ప్రాంతాల నుంచి 20 ప్రత్యేక బస్సులను నడపనుంది.

రథసప్తమి సందర్భంగా ప్రధాన ఆలయాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, వారు సురక్షితంగా ఆలయాలకు చేరుకునేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని టీఎస్ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్, సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. భక్తుల రద్దీ మేరకు అవసరమైతే మరిన్ని బస్సులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రథసప్తమి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను భక్తులు ఉపయోగించుకోవాలని కోరారు. గురువారం వసంత పంచమి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరకు, వర్గల్‌కు 108 బస్సులను ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు.

# కర్తవ్య పథ్‌లో గణతంత్ర వేడుకలు






- మొదటి పేజి తరువాయి

స్వాతంత్ర్య సమరయోధుల కలలు నిజమవ్వాలంటే కలిసి ముందుకు సాగాలని దేశ ప్రజలకు సందేశమిస్తూ ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. " భారతీయులు అందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు. స్వాతంత్ర్య అమృత్ మహెూత్సవ్ సమయంలో జరుపుకుంటున్న ఈ గణతంత్ర దినోత్సవం విశిష్టమైనది. దేశం కోసం అసువులుబాసిన స్వాతంత్ర్య సమరయోధుల కలలు నిజం కావాలంటే కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అని హిందీలో ట్వీట్ చేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ అమరవీరులకు నివాళులర్పించారు. నేషనల్ వార్ మెమోరియల్ వద్ద వారికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం యుద్ధ స్మారకం వద్ద ఉన్న డిజిటల్ విజిటర్స్ బుక్ లో తన సందేశాన్ని రాశారు.

### ఆకట్టుకున్న శకటాలు, ప్రదర్శనలు

23 శకటాలు ప్రదర్శనలో ఆకట్టుకున్నాయి. వీటిలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 17, వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖల నుంచి 6 పాల్పంచుకున్నాయి. ఇవి భారతదేశ సాంస్కృతిక వారసత్వం, ఆర్థిక పురోగతి, జాతీయ భద్రతను వివరించాయి. దేశవ్యాప్త "వందే భారతం" నృత్య పోటీల ద్వారా ఎంపికైన 479 మంది కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. దేశ వ్యాప్త పోటీల ద్వారా నర్తకిలను ఎంపిక చేయడం ఇది రెండోసారి.

### హైలెట్‌గా డేర్ డెవిల్స్ బృందం మోటార్ సైకిల్ ప్రదర్శన

కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్ డేర్ డెవిల్స్ బృందం చేసిన మోటార్ సైకిల్ ప్రదర్శన, యోగా ప్రదర్శనతో సహా అనేక నిర్మాణాలు ప్రేక్షకులను పులకింపజేశాయి. శౌర్యం, కళ. సంస్కృతి, క్రీడలు, ఆవిష్కరణలు, సామాజిక సేవ రంగాలలో అత్యుత్తమ విజయాలు సాధించినందుకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాన్ని అందుకున్న 11 మంది పిల్లలు కూడా కవాతులో భాగమయ్యారు.



# సారీ.. రాలేకపోతున్నాం...

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఈ నెల 30వ తేదీన ముగియబోతోంది. యాత్ర ముగింపు సభ జమ్మూకశ్మీర్ లోని శ్రీనగర్ లో జరగనుంది. ముగింపు సభకు భావసారూ ప్యత కలిగిన 24 రాజకీయ పార్టీలను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆహ్వానించారు.జోడో యాత్ర ముగింపు సభకు రావాలని కోరుతూ లేఖలు రాశారు. అయితే ఈ ఆహ్వానాన్ని నితీశ్ కుమార్ పార్టీ జేడీయూ తిరస్కరించింది. అదే రోజున తమ పార్టీకి అత్యంత ముఖ్యమైన కార్యక్రమాన్ని ప్రారంభించాల్సి ఉందని జేడీయూ జాతీయ అధ్యక్షుడు రాజీవ్ రంజన్ సింగ్ తెలిపారు. నాగాలాండ్ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారాన్ని అదే రోజున ప్రారంభిస్తున్నామని... అందుకే ముగింపు సభలో పాల్గొనలేకపోతున్నామని చెప్పారు.

# గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**చిలుకూరు, :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు గ్రామంలో ఆనంద్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ కుల,మత,లింగ,వర్గ వివక్ష లేకుండా దేశ ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను కల్పిస్తూ, ప్రతీపౌరుడు దేశాభివృద్ధికి పాటుపడాలనే లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన "భారత రాజ్యాంగం" అమలులోకి వచ్చిన సుదినం గణతంత్ర దినోత్సవం అని అన్నారు. స్వతంత్ర ఫలాలు ప్రజలందరికీ అందాలని మహనీయులు దేశ స్వతంత్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. దళితులకి,బడుగు బలహీన వర్గానికి రిజర్వేషన్ కల్పించిన మహానీయుడు అంబేద్కర్ అన్నారు.స్వాతంత్ర్య యోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు, హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్య ఫలాలను అనుభవించేందుకు తోడ్పడిన గొప్ప భక్తులందరి స్మారక దినోత్సవంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం, అహింసా, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. ప్రజలే స్వయం పాలకులై తమ ప్రభుత్వాలను నిర్దేశించుకునే సర్వసత్తాక సార్వభౌమాధికారం



భారత దేశ ప్రధాన లక్షణమని అన్నారు. భిన్న సంస్కృతులు, విభిన్న సాంప్రదాయాలు, విలక్షణమైన సామాజిక భిన్నత్వంతో కూడిన ఏకత్వాన్ని ప్రదర్శిచడమే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత దేశం యొక్క గొప్పతనమని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారత పౌరుల విశ్వమానవతత్వానికి, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ప్రాపంచిక దృక్పథానికి ప్రతీకగా నిలుస్తున్నదన్నారు. పలు రకాల వేష భాషలు, ప్రాంతాలు, నైసర్గిక స్వరూపాలతో కూడిన భారత దేశం రాష్ట్రాల సమాఖ్యగా ఏకత్వాన్ని దృఢంగా కొనసాగించడం గర్వకారణమన్నారు.భారత దేశంలో నూతనంగా అవతరించిన తెలంగాణ రాష్ట్రం రాజ్యాంగం అందించిన ఫెడరల్ స్ఫూర్తిని ఆది నుంచి ప్రదర్శిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు ఎంపీటీసీ రమణా నాగయ్య, సొసైటీ చైర్మన్ జనార్ధన్, బండి కాశయ్య , డైరెక్టర్లు నెల్లూరు నాగేశ్వరరావు ,రాము, వెంకయ్య, రామకృష్ణ, చాంద్ పాషా, దొంతగాని నరసింహారావు, భారతమ్మ, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

### ఎన్నికల హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**కోదాడ,** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 30న భారత్ జోడోయాత్ర ముగింపు అనంతరం హాథ్ సే హాథ్ జోడో యాత్రతో ప్రతి గడప గడపకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ,రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసరాలు ధరలు అదుపు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలన పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు .రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో ప్రజల్లో విశేష మైన ఆదరణ లభిస్తుందని కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రాబోతుందని తెలిపారు. ఈ సందర్భంగా హాథ్ సే హాథ్ జోడో యాత్ర కరపత్రాలను, డోర్ స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు ,మున్సిపల్ కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షాబుద్దీన్, రమ నిరంజన్ రెడ్డి, మాతంగి బసవయ్య, సైదిబాబు, కుడుముల లక్ష్మీనారాయణ, దాదావలి పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పురస్కారాలు



**కోదాడ, :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగ ప్రశంసా పత్రాలు సూర్యాపేట జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ చేతుల మీదుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఐసిడిసి సెక్టార్ సూపర్వైజర్ శివకుమారి, కోదాడ ఐసిడిసి సబార్డినేటర్ దారావత్ గణపతి మరియు కోమరబండ అంగన్వాడి వన్ సెంటర్ నుండి ఉత్తమ హెల్పర్ చట్టు సావిత్రికి ఉత్తమ సేవా పురస్కార పత్రాలు, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ అవార్డు గ్రహీతలకు అందజేసి అభినందించారు.

# అంగన్వాడి విద్యార్థులకు ప్లేట్స్ అందజేత.



మహబూబాబాద్ :గూడూరు మండలం పడమర గూడూరు అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులు వారి ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నీలం.సతీష్ సొంత ఖర్చులతో విద్యార్థులకు ప్లేట్స్ ను అందించడం జరిగింది. పౌష్టికాహారం కూడా విద్యార్థులకు అందివాలని అంగన్వాడి టీచర్ కు సూచనప్రాయంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పోలేపాక.రమక్క,ఆశ వర్కర్ నాగేల్లి. గీత, విద్యార్థులు, గ్రామస్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత కార్యాలయాల సముదాయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్



74వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి కీలకోపన్యాసం చేశారు.

రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు.

ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ అమోయ్ కుమార్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు తిరుపతి రావు, ప్రతిక్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఐఎఎస్ కదివరన్ ఫలనీ, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరుల పాల్గొన్నారు

# ఆర్.టి. సి. కల్పిస్తున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన సదస్సు






తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ గారు విసి అండ్ ఎండి సజ్జనర్ ఐపీఎస్ గారి యొక్క ఆదేశానుసారం సత్తుపల్లి జోన్ డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి గారి ఆదేశంతోనే సత్తుపల్లి డిపోకు రావడం జరిగింది సత్తుపల్లిలో ఈ రోజు నుండి మూడు రోజుల వరకు సత్తుపల్లి డిపో పరిధిలో ఆర్టీసీ కళాబృందం పర్యటించనున్నది. సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి మేడం గారి యొక్క ఆదేశాలతోని ఈరోజు అశ్వారావుపేట బస్ స్టేషన్ లో ప్రోగ్రాం ఇవ్వడం జరిగింది.ఆర్టీసీ గురించి ఆర్టీసీ బస్సుల గురించి ఆర్టీసీ కల్పిస్తున్న రకరకాల రాయితీల గురించి పాసుల గురించి పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే దిశగా పాటల ద్వారా నాటికల ద్వారా తెలియజేయడం. జరిగింది. సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతిరోజు ఒకే రూట్లో ప్రయాణం చేసే ప్రయాణికుల కోసం 20 రోజుల ప్రయాణ చార్జి తో 30 రోజులు ప్రయాణం చేసే విధంగా సీజన్ టికెట్ పెట్టడం జరిగింది. తిరుపతికి వెళ్లేటువంటి ప్రయాణికులకు ఆర్టీసీ బస్సుల్లో రిజర్వేషన్ చేసుకునేటువంటి ప్రయాణికులకు రిజర్వేషన్ ఇక్కడితోపాటు దర్శనం టికెట్ కూడా ఇవ్వబడుతుంది. లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ కలిగి ఉన్నటువంటి నిరుద్యోగ యువకులకు ఆర్టీసీలో డ్రైవింగ్లో శిక్షణ ఇచ్చి డ్రైవింగ్ లైసెన్స్ ని కూడా ఇప్పించడం జరుగుతుంది. తార్నాక ఆసుపత్రిలో ప్రజలందరికీ రాయితీతో కూడినటువంటి వైద్యాన్ని కల్పించడం జరిగింది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం సుఖవంతం శుభప్రదం, అదే ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరం. ప్రజలంతా ఆర్టీసీని ఆదరించి ఎల్లవేళల ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ఆర్టీసీకి అండగా ఉండాలని అశ్వారావుపేట పట్టణ ప్రజలందరినీ కోరడ%శీ%జరిగింది.ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి, స్టేషన్ మాస్టర్ గడ్డం శ్రీనివాసరావు, యన్. సునీత స్టేషన్ కంట్రోలర్ మరియు కళాబృందం టెన్ లీడర్ సాంబయ్య తో శంకర్, శ్రీనివాస్, రమేష్, ఎల్లస్వామి,వెంకటస్వామి, బి కుమార్ తో పాటు సత్తుపల్లి డిపో స్టేషన్ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా డెబ్బై నాలుగవ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు.

"సామాన్య ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతాం. నేరస్థులతో కఠినంగా వ్యవహరిస్తాం": కమిషనర్ డి.ఎస్. చౌహాన్ ఐ.పి.ఎస్







**మేడ్చల్ జిల్లా** :రాచకొండ కమిషనర్ శ్రీ డి.ఎస్. చౌహాన్ ఐ.పి.ఎస్.,ఆధ్వర్యంలో డెబ్బై నాలుగవ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు రాచకొండ పోలీస్ కమిషనరేట్, నేరేడ్మెట్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు, అధికారులకు, మరియు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. డి.సి.పి లు, అదనపు డి.సి.పి లు, ఏ.సి.పిలు, ఇన్స్పెక్టర్లు ఇతర రాచకొండ అధికారులు మరియు కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది వేడుకలలో పాల్గొనడం జరిగింది.

వేడుకల అనంతరం సిబ్బందిని ఉద్దేశించి కమిషనర్ డి.ఎస్. చౌహాన్ ఐ.పి.ఎస్., మాట్లాడుతూ, స్వాతంత్రానంతరం మన దేశం ఒక సర్వసత్తాక, సార్వభౌమ, లౌకిక రాజ్యంగా రూపుదిద్దుకోవడంలో రాజ్యాంగం పోషించిన ప్రముఖ పాత్రను వివరించారు.దేశంలో ఉన్న వివిధ రకాల మతాలు, కులాలు, జాతుల ప్రజలను ఒకే తాటి మీద ఉంచుతూ దేశ సమగ్రతను కాపాడుతున్న రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని పేర్కొన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల వల్లే అన్ని వర్గాల ప్రజలకూ విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు లభిస్తున్న విషయం గుర్తు చేసారు.

రాచకొండ కమిషనరేట్ పరిధిలో నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలలో అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు మరియు మహిళల పట్ల నేర నియంత్రణకు మరియు రక్షణకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు తెలిపారు. సామాన్య ప్రజలతో స్నేహపూర్వకమగా మెలుగుతామని అదే సమయంలో నేరస్తులతో కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు.

# అంగన్వాడి విద్యార్థులకు ప్లేట్స్ అందజేత.



మహబూబాబాద్ : గూడూరు మండలం పడమర గూడూరు అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులు వారి ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నీలం.సతీష్ సొంత ఖర్చులతో విద్యార్థులకు ప్లేట్స్ ను అందించడం జరిగింది. పౌష్టికాహారం కూడా విద్యార్థులకు అందివాలని అంగన్వాడి టీచర్ కు సూచనప్రాయంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పోలేపాక.రమక్క,ఆశ వర్కర్ నాగేల్లి. గీత, విద్యార్థులు, గ్రామస్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిషనరుకు శుభాకాంక్షలు



తుర్కయాంజల్ మున్సిపాలిటీ నూతనంగా బదిలీపై వచ్చిన కమిషనర్ షాబీర్ అలీ ని మర్యాదపూర్వకంగా కలసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ రమావత్ కళ్యాణ్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు భాగ్యమ్మ, ధనరాజ్ కీర్తన, విజయనంద్ రెడ్డి, వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

# భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కవి సమ్మేళనం అక్షర కుసుమాలు సాహిత్య వేదిక ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు





భారత గణ తంత్ర దినోత్సవం సందర్భంగా అక్షర కుసుమాలు సాహిత్య ఆధ్వర్యంలో కవిసమ్మేలనం ప్రగతినగర్ సు ందరయ్య భవ నంలో నిర్వహించారు.రచయిత,నటులు సాధనాల వేం కట స్వామి,కథా రచయిత అచ్యుత రామయ్య అధ్యక్షతన కవితలు చదివించి వారికి సన్మానాలు సత్కారాలు చేసారు ముఖ్యంగా యువతను ఉద్దేశించి నేటి తరానికి మ ంచి సూ చనలు చేసారు.ఈ కార్యక్రమంలో రవీంద్రబాబు అరవా ప్ర ముఖ కవి, గాయకుకులు గణతంత్రం గురించి మువ్వన్నెల జెండా గజెల్ శ్రావ్యంగా పాడి ప్రేక్షకుల మన్ననలు పొందారు.అదేవిధంగా కవిత చదివి అందరినీ అలరించారు

# రాజ్ భవనా... రాజకీయ భవనా .... : ప్రవీణ్ కందుకూరి( PK )



కొత్త కొత్త భవనాలు కడితే అభివృద్ధి కాదు అని రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి రాజకీయాలు మాట్లాడుతున్న గవర్నర్ తమిళసై గారు రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారిని కించపరచడమే అని తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని భారత రాష్ట్ర సమితి పార్టీ సూర్యాపేట జిల్లా యూత్ నాయకులు ప్రవీణ్ కందుకూరి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ కేసీఆర్ గారి మీద ఉన్న రాజకీయ కక్షతో మాట్లాడుతున్న రాజకీయ మాటలకు నిదర్శనమే ప్రస్తుతం గవర్నర్ గారి వ్యవహారం అన్నారు. కొత్త కొత్త భవనాలు కడితే అభివృద్ధి కాదని మాట్లాడుతున్న తమిళ్ సాయి గారు నూతన పార్లమెంట్ భవనాన్ని నిర్మిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని కూడా మీరు అభివృద్ధి చేయటం లేదు అని అనగలరా. ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నూతనంగా ఏర్పాటు జరిగిన 33 జిల్లాలకు గాను నూతన కలెక్టరేట్ భవనాల నిర్మించడం మరియు రాష్ట్ర నూతన సచివాలయాన్ని నిర్మించి దానికి ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి పేరు ఏర్పాటు చేయడం ఆ నూతన సచివాలయాన్ని త్వరలోనే ప్రారంభించడం.... ప్రజల పట్ల అంకితభావంతో, పేరుపేరునా అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారి విజన్ కు నిదర్శనమని దాన్ని జీర్ణించుకోలేక ఈరోజు భారతీయ జనతా పార్టీ నాయకురాలుగా మాట్లాడుతున్న గవర్నర్ తమిళసై గారు వెంటనే స్వచ్ఛందంగా తన పదవికి రాజీనామా చేసి రాజకీయాలు చేసుకోవాలని ఆయన హితువు పలికారు. ఎందుకంటే నూతన మండలాలు, నూతన గ్రామపంచాయతీలు, నూతన మున్సిపాలిటీలు, నూతన జిల్లా కేంద్రాలు, నూతన రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయడమే కాకుండా దానికి సంబంధించిన నూతన భవనాలను నిర్మించడం, నూతన అధికారులను ఏర్పాటు చేయడం ఈరోజు మారుమూల ప్రజలకు కూడా ప్రభుత్వ పనితీరును వారి వద్దకే చేర్చడం ద్వారా సుపరిపాలన కేంద్రంగా అడుగులు వేసేలా కేసీఆర్ గారు తీసుకున్న ఒక్కో నిర్ణయం ఈరోజు భారతదేశానికే రోల్ మోడల్ గా కనిపిస్తుందని దాన్ని జీర్ణించుకోలేని కొంతమంది కుహనా రాజకీయాల జాబితాలో చేరి రాజ్ భవన్ ను రాజకీయ భవన్ గా మార్చిన తమిళసై గారు క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన పోరాడుతామని ఆయన హెచ్చరించారు.

# సురక్ష సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు


సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిక్కర గోపీ శంకర్ యాదవ్



అబ్దుల్లపూర్మెట్ మండల కేంద్రం పరిధిలోని జన్నుర్మ్ కాలనీలో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిక్కర గోపీ శంకర్ యాదవ్ భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉండి బాధ్యత గల పౌరునిగా మెలగాలని అప్పుడే మహనీయుల కలలు గన్న పూర్ణ స్వరాజ్య కల నెరవేరుతుందని చెపుతూ పంద్రాగస్టుకు గణతంత్ర దినోత్సవానికి గల వ్యత్యాసాన్ని తెలియ జేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు, కాలనీ పెద్దలు,సురక్ష కోర్ కమిటీ సభ్యులు, మహిళలు, యువత, చిన్నారులు, తదితరులు,పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

- పూర్వ విద్యార్థులు అంటే ఆత్మీయ సమ్మేళనమే కాదు స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేయటం గొప్ప



**మహబూబాబాద్ జిల్లా బయ్యారం,** పూర్వ విద్యార్థులు అంటే సంవత్సరానికి ఒక్కసారి ఆత్మీయ సమ్మేళనం కాదు స్నేహితుని కుటుంబం ఆర్థికంలో ఉన్నప్పుడు సాయం చేయటమే గొప్ప అని నిరూపించారు.. బయ్యారం కి చెందిన 1991-92 విద్యార్థుల బ్యాచి తమతో చదువుకున్న స్నేహితుడు నేలమర్రి శ్రీనివాస్ ఇటీవలే అనారోగ్యంతో మరణించాడు విషయం తెలుసుకున్న స్నేహితులంతా కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని(41000) అందజేశారు. ఈ కార్యక్రమంలో 1991-92 బ్యాచ్ స్నేహితులంతా పాల్గొన్నారు..

04
శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
శుక్రవారం | మేడ్చల్
27 జనవరి 2023
www.subhatelangana.in



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హరీశ్,
- పోలీసుల గౌరవ వందనం...
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**మేడ్చల్ జిల్లా జనవరి 26 :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఎంతో ముందంజలో ఉందని, మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం, సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ హరీశ్ అన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శామీర్పేటలోని నూతన కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరీశ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేశారు. జిల్లాను అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్ళి అభివృద్ధిలో ముందుంచేందుకు కృషి చేయాలని అధికారులను కోరారు.గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలోని ఆయా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కలెక్టర్ హరీశ్ ప్రశంసాపత్రాలను అందచేశారు.ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ (డీఆర్డీఏ) వారికి స్వయం సహాయక సంఘాల (ఎస్హెచ్జీ %--% సెల్ఫ్ హెల్ప్ గ్రూప్) కు బ్యాంకు లింకేజీ కింద రూ.30 కోట్ల విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ హరీశ్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జెడ్పీ వైస్ ఛైర్మన్ బెస్త వెంకటేశ్, జిల్లా కోపరేటివ్ డైరెక్టర్ మధుకర్ రెడ్డి,శామీర్పేట్ జెడ్పీటి సి , అనిత, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, డీసీపీ సందీప్, జిల్లా కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, స్థానిక జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భారత 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మీడియా ప్రతినిధులందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.

స్వతంత్ర దేశముగా ఆవిర్భవించిన మన భారతావని స్వేచ్ఛ, సమానత్వ%శీ%, సౌభ్రాతృత్వం మరియు అభివృద్ధి ఫలాలను అన్ని వర్గాలకు అందించడానికి గౌరవనీయులు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ లాంటి మహనీయులు రూపొందించిన రాజ్యాంగ%శీ% ద్వారా1950 జనవరి 26 న, మన దేశాన్ని గణతంత్ర దేశ%శీ%గా ప్రకటించుకున్న విషయం మీ అందరికీ తెలుసు.దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాలను పణంగా పెట్టిన ఎందరో త్యాగధనులకు జోహార్లు అర్పిస్తూ వారి త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నదని వినమ్రంగా తెలుపుకుంటున్నాను.

సమగ్ర అభివృద్ధి, మెరుగైన సేవలు లక్ష్య%శీ%గా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె మరియు పట్టణ ప్రగతి కార్యక్రమాలు మన జిల్లాలో ప్రజా ప్రతినిధులు మరియు ప్రజల భాగస్వామ్య%శీ%తో స్ఫూర్తి దాయకంగా నిర్వహించ బడుతున్నవి. జిల్లాలోని అన్ని గ్రామాలను మరియు పట్టణాలను ఆదర్శంగా రూపొందించడానికి పల్లె మరియు పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా మౌలిక సదుపాయాలైన వైకుంఠధామాలు, స్మృతివనాలు,డంపింగ్యార్డులు, పిల్లలకు,పెద్దలకు ఆహ్లాదకరమైన పార్కులు, పచ్చదనం కోసం నర్సరీల ఏర్పాటు, మొక్కల పెంపకం, ప్రభుత్వ భవనాల మరమ్మత్తులు చేయడం, నీటి సంరక్షణ కోసం ఇంకుడు గుంతల ఏర్పాటు, పారిశుద్ధ్య అవసరాల కోసం ట్రాక్టర్లు సమకూర్చుకోవడం, విద్యుత్ సౌకర్యాలు మెరుగుపరుచు కోవడంతో పాటు పర్యావరణాన్నికి హాని కలిగించే ప్లాస్టిక్ ను నిషేధించుట వంటి కార్యక్రమాల అమలుకు కృషిచేస్తున్న వారందరికీ నా హృదయపూర్వకధన్యవాదాలు.

సర్వే%శీ%ంద్రియానాం నయనం ప్రధానం అనే దృష్టి కోణంతో మన గౌరవ ముఖ్యమంత్రి కె . చంద్రశేఖర్ రావు దిశానిర్ధేశంలో మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమఒ ఈ మాసం 18 వ తారీకు నుండి ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం వంద రోజుల పాటు 27 లక్షల 51 వేల 810 మంది ప్రజలకు 83ప్రత్యేక కంటి వైద్య బృంధాల ద్వారా,418 ప్రత్యేక నేత్ర వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలందరికీ వివిధ రకాలైన కంటి సమస్యలను పరిష్కరిస్తూ విజయవంతంగా నిర్వహించ గలుగుతున్నందుకు సంతోషిస్తున్నాను.అవసరమైన వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందించడం జరుగుతుంది. తెలంగాణ రోగనిర్ధారణ కేంద్రాల ద్వారా ప్రజలకు 52 రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా సేవలు అందించడం జరుగుతున్నది. అందుకు గాను కేంద్రప్రభుత్వం ద్వారా నేషనల్ క్వాలిటీ అస్సురెన్స్టాండర్డ్స్ కేంద్రాలుగా గుర్తించబడి 3 లక్షలరూపాయల నగదు పురస్కారంపొందిందని తెలుపుటకు సంతోషిస్తున్నాను.

జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను,ఎకరాకు పదివేలరూపాయలు చొప్పున, 34, 534 మంది రైతులకు, 66 కోట్ల64 లక్షల రూపాయలురైతుబంధుపథకం ద్వారా పెట్టుబడి సహాయం అందజేయడం జరిగినది. "రైతుజీవి తభీమా"పథకంద్వారా మనజిల్లాలో ఇప్పటివరకు చనిపోయిన 416 రైతుకుటుంబాలకు 20 కోట్ల 80 లక్షలరూపాయలు భీమాసహాయం అందజేయడం జరిగినది.జిల్లాలో 3,928హెక్టార్లలో ఉద్యాన పంటల సాగు జరుగుతున్నది. సమీకృత ఉద్యాన అధివృద్ధి పథకంలో భాగంగా పండ్లు మరియు కూరగాయలు సాగు చేసే 34మంది రైతులకు 40%రాయితీని అందించడం జరిగినది.తెలంగాణ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో భాగంగా 80 నుండి90శాతంసబ్సిడీ పైన ఇప్పటి వరకు 32 హెక్టర్లకు 21 మందిరైతులకు డ్రిప్ పరికరాలను మంజూరు చేయడమైనది.

జిల్లాలో 636 చౌకధరల దుకాణములద్వారా 5 లక్షల 25 వేల ఆహారభద్రతకార్డుల ద్వారా 17 లక్షల 26 వేల మందికి రేషన్ సరుకులు పంపిణీ చేయబడుతున్నవి. ఇప్పటి వరకు 1 కోటి 71 లక్షల మెట్రిక్టన్నుల బియ్యం, 18 వేల 715 మెట్రిక్టన్నులగోధుమలు మరియు 164 టన్నుల చక్కెర పంపిణీచేయడం జరిగినది. క్రొత్తగా 983 ఆహార భద్రతకార్డులు మంజూరుచేయబడ్డాయి. జిల్లా పౌర సరఫరాల సంస్థ ద్వారా ప్రస్తుత వానాకాలానికి సంబంధించి 11 ధాన్య సేకరణ కేంద్రముల ద్వారా లక్ష నలభై మూడువేల క్వింటాళ్ల ధాన్యమును రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి 2 వేల 809 మంది రైతుల ఖాతాలలో 29కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది.ప్రజలకు సత్వర సేవలు అందించడానికి వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ లు, మ్యుటేషన్ లు వంటి సేవలు పారదర్శకంగా మరియు వేగవంతంగాధరణి పోర్టల్ ద్వారాసేవలు అందించడం జరుగుతుంది.వివిధ భూసమస్యల క్రింద 31 వేల ఆన్ లైన్ దరఖాస్తులు రాగా ఇందులో 27వేల దరఖాస్తులు పరిష్కరించడం జరిగింది.

జిల్లాలో హరితహారం కార్యక్రమంలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు గాను 78 నర్సరీల ద్వారా మొక్కల పెంపకం జరుగుతుంది.ప్రతి గ్రామ పంచాయితీలో పల్లె ప్రకృతి వనాలను,మునిసిపల్ పరిధిలో బృహత్పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటుచేసుకొని వివిధ శాఖల సమన్వయంతో ఇప్పటికే 65 లక్షల 53వేల మొక్కలు నాటి, జిల్లా లక్ష్యాన్నిఅధిగమించిరాష్ట్రంలో ఆదర్శంగా నిలిచామని తెలుపుటకు ఆనందిస్తున్నాను.

సామాజిక భద్రత కోసం జిల్లాలో వృద్దాప్య, వితంతు, గీత కార్మిక, చేనేత, ఒంటరి మహిళలకు, బోదకాలు వ్యాధిగ్రస్తులకు మరియు బీడీ కార్మికులకు ప్రతి నెల రూ. 2016/- చొప్పున మరియు వికలాంగులకు రూ. 3016/- చొప్పున లక్ష 49వేల 114మంది పింఛన్ దారులకు 36కోట్ల 42 లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుంది. బ్యాంకు లింకేజి ద్వార 2785స్వయం సహాయక సంఘాలకు 152కోట్ల 93 లక్షల రూపాయల లక్ష్యానికి 125 కోట్ల 97 లక్షలు పంపిణీ చేయడం జరిగింది.గొర్రెల పంపిణీ పథకము క్రింద ఇప్పటి వరకు 48కోట్ల 82 లక్షల రూపాయలతో 75% సబ్సిడీతో 3,864యూనిట్లు పంపిణీ చేయడం జరిగింది. పశువులకు అత్యవసర పశు వైద్య సేవలు అందించేందుకు జిల్లాలో రెండు సంచార పశు వైద్య శాలలు ఏర్పాటు చేయడమైనది. ప్రభుత్వము చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంలో భాగ%శీ%గా జిల్లాలోఇప్పటివరకు 233 చెరువులలో 69లక్షల 66వేల చేప పిల్లలు విడుదల చేయడం జరిగినది. ఔత్సాహిక మత్స్యకార మహిళలకు చేపలు, రొయ్యల వంటకాల తయారీ, మార్కెటింగ్ అంశాలపై 14మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

టిఎస్ఐపాస్ద్వారా జిల్లాలో ఇప్పటివరకు5,558 ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వివిధశాఖలనుండి9,503 అనుమతులు ఇప్పించడంజరిగింది . ఇప్పటివరకు10,400సూక్ష్మ, చిన్న, మధ్యతరహా మరియు భారీపరిశ్రమలు రూ.15వేల 459 కోట్ల పెట్టుబడితో స్థాపించి సుమారు 2 లక్షల 18 వేల మందికి ఉపాధికల్పిస్తున్నాము.జిల్లా పరిశ్రమల కేంద్రంద్వారా ప్రధానమంత్రి ఉపాధికల్పన పథకం క్రింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు రుణముతో కూడిన సబ్సిడీద్వారా 27 సూక్ష్మపరిశ్రమలు స్థాపించబడినవని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను. ఆరోగ్య లక్ష్మి పథకం క్రింద గర్భిణిలు, బాలింతలు, శిశువులకు పౌష్టిక ఆహారం కోసం పాలు, గుడ్లు, బాలామృతంమరియు సంపూర్ణ భోజనం అందిస్తున్నాము. జిల్లాలోని 793 అంగన్వాడి కేంద్రాల ద్వారా సుమారు 70,600మంది పిల్లలు మరియు 11,500మంది గర్భిణీలు, బాలింతలు ఈ పథకం ద్వార ప్రతి రోజు లబ్ది పొందుతున్నారు. జిల్లాలో పిల్లలు మరియు బాలికలకు పూర్తి భద్రత కల్పించేందుకు సఖి సెంటర్లు ఏర్పాటు చేసి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతున్నది.అసంఘటిత రంగంలో పనిచేస్తున్న బాలకార్మికులను ఆపరేషన్ స్మైల్,ముస్కాన్ ద్వారా సంరక్షించి వారిని బాలల పునరావాస కేంద్రాలకు తరలించి వారి భవితకు చేయూత అందిస్తున్నాము. ఆర్థిక పునరావాస పథకం క్రింద 26 మంది దివ్యాంగులకుసబ్సిడీ ఋణముల ద్వారా 20 లక్షల 30 వేల రూపాయలు మంజూరు చేసి మరో 20 మంది దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా అందించడమైనది. దివ్యాంగులను వివాహం చేసుకునే ఇతరులకు వివాహ ప్రోత్సాహక నగదు క్రింద లక్ష రూపాయలను,14 మంది జంటలకు మంజూరు చేయడమైనది. భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులకు ఇప్పటి వరకు 1,581మందికి గాను వివిధ పథకాలక్రింద8 కోట్ల 24 లక్షల రూపాయలుపంపిణీ చేయడమైనది. అలాగే తెలంగాణ కార్మికసంక్షేమ బోర్డుద్వారా దుకాణాలు,సంస్థలు మరియు పారిశ్రామిక కార్మికులకు 132మందిలబ్ధిదారులకు4.26లక్షల రూపాయలు పంపిణిచేయడమైనది.జిల్లాలో మిషన్ భాగీరథపథకం ద్వారా ఓఆర్ఆర్ వెలుపల ఉన్న 35,649గ్రామీణ గృహాలకు ప్రతిరోజు 12,285 లీటర్లత్రా గునీటిసరఫరాచేయబడుతున్నది. చెరువుల ఆయకట్టు స్థిరీకరణ మరియు భూగర్భ జలాలను మెరుగుపరిచి479 చెరువులకు ఎఫ్ టి ఎల్ పరిధి నిర్ణఇంచడమైనది. తద్వారా జిల్లాలోని అన్ని చెరువులను సంరక్షించి మరియు సుందరీకరించి ప్రజలకు అందుబాటులో ఉంచడమైనది.పేద ఆడపిల్లల పెళ్లి,తల్లిదండ్రులకు భారం కాకుండా కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పేరుతో ఒక లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఈ పథకం క్రింద మన జిల్లా లో ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ వర్గాలకు చెందిన 8 వేల 329 మంది యువతులకు 83 కోట్ల 38 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.నిరుపేద గృహ నిర్మాణ పథకం అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. నూటికి నూరు శాతం ప్రభుత్వ వ్యయంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వడం దేశంలోనే ప్రథమ%శీ%. జిల్లాకుకేటాయించబడిన 2350ఇళ్ళలో979ఇళ్ళనిర్మాణముచేపట్టడమైనది.అందులో665 ఇళ్లు42కోట్ల రూపాయలతో పూర్తిచేయడముజరిగినది. జి.హెచ్.ఎం.సి పరిధిలో జిల్లా పట్టణ ప్రాంతంలో 38 వేల 419రెండు పడకల ఇండ్లు మంజూరు కాగా అందులో 22 వేల 312పూర్తిచేయడమైనది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మన ఊరు మన బడి, మన బస్తి మన బడి" కార్యక్రమంలో మన జిల్లా నుండి మొత్తం 176 పాఠశాలలను గుర్తించడంజరిగింది. ఇందులో30పాఠశాలలుప్రారంభించడానికిసిద్ధంగా ఉన్నాయి. మనజిల్లా విద్యాభ్యాసంలోప్రథమస్థాయిలోఉంచేందుకు "తొలిమెట్టు" కార్యక్రమంఅద్భుతంగాజరుగుతున్నదనితెలియజేయుటకుసంత ోషిస్తునాను.నిరుపేద ఎస్.సి ల కొరకు ప్రభుత్వం "తెలంగాణ దళిత బంధు" కార్యక్రమం చేపట్టినది. ఈ పథకం క్రింద ప్రతి లబ్దిదారునికి10 లక్షల రూపాయల చొప్పున 563మందికిపలురకములైన వాణిజ్య రవాణ వాహనాలు మరియుఇతర జీవనాధార యూనిట్లు మంజూరు చేయడమైనది. షీ క్యాబ్బెలట్ ప్రాజెక్ట్ క్రింద 23 మంది లబ్దిదారులకు క్యాబ్ లనుపంపిణి చేయడం జరిగింది. తీగ జాతి పందిరి నిర్మాణ పథకము క్రింద 6 మంది ఎస్.సి రైతులకుమరియు 13 మంది ఎస్.సి నిరుద్యోగ యువతీ యువకులకు మొబైల్ టిఫిన్ సెంటర్లు మంజూరు చేయడం జరిగింది.

ఈ సంవత్సరము18వేల 520మందిఎస్.సివిద్యార్దిని, విద్యార్థులకు87 కోట్ల 81లక్షల రూపాయలను స్కాలర్ షిప్ ద్వారా అందిస్తున్నాము.అంబేద్కర్ ఓవర్సీస్ విద్య నిధి ద్వారా 60మందిఎస్.సివిద్యార్దిని, విద్యార్థులకు 6కోట్ల 24 లక్షల రూపాయలు మరియు ముగ్గురు గిరిజన విద్యార్థులకు60 లక్షలు రూపాయలుపంపిణి చేయడం జరిగింది.

ఎస్.సిఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ ద్వారా17జంటలకు42 లక్షల 50వేల రూపాయలు మంజూరు చేయడమైనది.

జిల్లాలో వెనుకబడిన తరగతుల మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్దిని, విద్యార్థులకుఉపకార వేతనములు మరియు ఫీజ్ రియంబర్స్మెంట్పథకం క్రింద 284.46కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. 250,7,452 లబ్దిదారులకు అందించడం జగురుతుంది.మైనారిటీలలో నిరక్షరాసత్యను రూపుమాపేందుకు 8 గురుకుల కళాశాలలలో 4880మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించడమైనది. విదేశాలకు వెళ్లి విద్యనభ్యసించే మైనారిటీ విద్యార్థులకు 3కోట్ల 38 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడమైనది.జిల్లా పరిధిలోని మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో 60 తెలంగాణ క్రీడా ప్రాంగణ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నవి. యువతకి ఉపాధి కల్పించడానికి దేవరయంజాల్లో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి కంప్యూటర్, బ్యుటీషియన్ మరియు టైలరింగ్ కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది.

మన జిల్లాలో ఉన్న721కిలోమీటర్ల పొడవైన రాష్ట్ర,అంతరాష్ట్ర, జిల్లా, సీసీ, బీటి రోడ్లను ఆర్ అండ్ బి మరియు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖల అధ్వర్యంలో ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తూ ప్రయాణానికి అనుకూలంగా నిర్వహిస్తున్నాం. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుంది. మహిళలకు పూర్తి భద్రత, రక్షణ కల్పించే విషయంలో పోలీస్ యంత్రాంగం తీసుకున్న ప్రత్యేక చర్యలు మంచి ఫలితాలనిస్తునాయి. జిల్లాలో సైబరాబాద్ మరియు రాచకొండ కమీషనర్ల అధ్వర్యంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తతతోఉంటూ శాంతి భద్రతలకు భంగం కలగకుండా చేస్తున్నారు. మన జిల్లాలో వెలుగొందుతున్న అతి పురాతనమైన కీసరగిరి రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ప్రముఖ పర్యాటక పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దడానికి అన్ని విధాల కృషి చేస్తున్నాము. ఈ సంవత్సరం కూడా కీసరగిరిబ్రహ్మోత్సవాలను ఎప్పటి లాగే ఎంతో వైభవంగా భక్తీ, శ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించు కోవడానికి సన్నద్ధంఅవుతున్నాము. మనందరం కలలుకన్న బంగారు తెలంగాణలో మన జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుటకు అందరు కలిసి మెలిసి సమాలోచనలు, సమీక్షలు చేసుకుంటూ జిల్లాను అన్ని రంగాలలో మరింత అభివృద్ధి పథంలోనడిపిస్తూ ముందుకు వెళదామని, దానికి మీఅందరి సహాయ సహకారం ఉంటుందని కోరుకుంటున్నానని తెలియజేశారు.

## టోల్ ప్లాజా లో జాతీయ జెండా ఆవిష్కరణ.



టోల్ ప్లాజా లో ప్రాజెక్ట్ మేనేజర్ ప్రభాకర్ రెడ్డి జాతీయ త్రివర్ణ పథకం ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటం మరియు గణతంత్ర దినోత్సవ ఆవిర్భావం గురించి పలు విషయాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మేనేజర్ సౌరో ప్రతాప్ సింగ్ మరియు సతీష్ మరియు సాయి కృష్ణారెడ్డి మరియు అనిల్ రెడ్డి హైవే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీగా చాప్లాతండా..

- జిల్లా కలెక్టర్ చేతుల మీదగా అవార్డును అందుకున్న సర్పంచ్ పాండు నాయక్..



74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డోర్నకల్ మండలంలోని ఉత్తమ గ్రామ పంచాయతీగా చాప్లాతండా మెరుగైన పారిశుధ్యం శానిటేషన్ పల్లె ప్రకృతి వనం పచ్చదనం పరిశుభ్రతతో గ్రామంలో ప్రతి రోడ్డు విరుపక్కల మొక్కలు పచ్చదనంగా చాప్లా తండా ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది గురువారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శశాంక ఎస్పి శరత్ చంద్ర అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదగా సర్పంచ్ పాండు నాయక్ అవార్డుతో పాటు ప్రశంసాపత్రం అందజేశారు

## మానవత్వం చాటుకున్న పెయింటర్.



**మహబూబాబాద్ :**మానవ జీవితంలో ఫోను అనేది విలువైనదిగా మానవ జీవితంలో ఒక ఫోన్ అత్యంత విలువైనదిగా భావిస్తాం. ఒకరి ఫోన్ చూసి ఆ ఫోన్ బాగుందని అలాంటి ఫోన్ కొనాలనే తపన ఉంటుంది. మరియు అలాంటి ఫోన్ దక్కించుకోవాలని ఉంటుంది. లేదా ఎక్కడైనా ఫోన్ దొరికితే ఎవరికి చెప్పకుండా దాచుకుని వాడుకునే ఈ కాలం మనది. కానీ ఒక సామాన్య మానవ జీవితాన్ని గడుపుతూ రోజు పెంటర్ కూలికి పోతూ కుటుంబాన్ని పోషించుకుట్టున్న నిరుపేద కుటుంబంలో పుట్టిన పేద దళితుడైనా ఎస్సి కాలనీ కీ చెందిన వంగూరి. సాగర్ అనే యువకుడికి దారిపొడవున వెళ్తుంటే మార్గమధ్యంలో అతడికి ఫోన్ దొరికింది. వెంటనే ఆశపడకుండా ఆ ఫోన్ ఎవరిది అని ఆరా తీయగా చంద్రుగూడెం కు చెందిన పొడుగు కృష్ణమూర్తి ఫోన్ పోగొట్టుకున్నాడు అని తెలుసుకుని సమాచారం అందించి అపోగొట్టుకున్న అవ్యకి కీ ఆ ఫోన్ వెంట్టనే ఆయన చేతికి అందించి సాగర్ మానవత్వం చాటుకున్నాడు.సాగర్ చేసిన పనికి పలువురు అభినందించారు.ఎస్సి కాలనీ వాసులు సాగర్ ను పోగొడతలతో ముచ్చేంతారు.






తిరుమలగిరి మొండ్రాయి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మండల పార్టీ అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్ రెడ్డి

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com